ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సమ్మిళిత పథకం ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఈరోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.
2. వైద్య నిపుణుల భద్రత కోసం స్వల్పకాలిక చర్యలపై చర్చించేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపి లు ఈరోజు పాల్గొంటున్నారు.
3. ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 2వ భారత్-చిలీ జాయింట్ కమిషన్ సమావేశానికి విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్ , చిలీ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అల్బెర్టో వాన్ క్లావెరెన్ లు సమావేశానికి సహ అధ్యక్షత వహిస్తారు.
4. గుజరాత్ లో సౌరాష్ట్ర, కచ్‌లోని వివిధ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

## JAN-DHAN

ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సమ్మిళిత పథకం ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఈరోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ పథకం కింద ఇప్పటివరకు 53 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు తెరిచారు . ఈ పథకాన్ని విజయవంతం చేసిన లబ్ధిదారులందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆర్థిక చేరికలను పెంచడంలో, కోట్లాది ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవం ఇవ్వడంలో జన్ ధన్ యోజన చాలా ముఖ్యమైనదని ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్ లో, పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ , ఈ

పథకం పేదలను ఆర్థిక స్రవంతిలో కలుపుతోందని , అట్టడుగు వర్గాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. జన్ ధన్-మొబైల్-ఆధార్ నంబర్ త్రివేణి సంగమం సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు వేగంగా , పారదర్శకంగా బదిలీ చేయడానికి , డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి వీలు కల్పించిందని ఆమె అన్నారు. గ్రామీణ , సెమీ అర్బన్ ప్రాంతాల్లో 67 శాతం ఖాతాలు తెరవగా , మహిళలకు 55 శాతం ఖాతాలు తెరిచినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.

**NSD**

**NTF-MEET**

వైద్య నిపుణుల భద్రత కోసం స్వల్పకాలిక చర్యలపై చర్చించేందుకు సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నేషనల్ టాస్క్ ఫోర్స్ , NTF, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపి లతో ఈరోజు సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి సహ అధ్యక్షత వహిస్తారు. నిన్న , వైద్య నిపుణుల భద్రత , వారి విధుల నిర్వహణలో భద్రత కోసం తగిన సిఫార్సులు చేయడానికి ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ మొదటి సమావేశం క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షతన న్యూఢిల్లీలో జరిగింది. సమావేశంలో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించి , టాస్క్ ఫోర్స్ సభ్యులు తమ సూచనలను తెలియజేశారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన వెబ్‌సైట్‌లో "NTFకి సూచనలు" పేరుతో జాతీయ పోర్టల్‌ను రూపొందించింది. దేశ వ్యాప్తంగా వ్యక్తులు, వివిధ వాటాదారుల నుండి సలహాలను కోరింది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసును విచారించిన సుప్రీంకోర్టు వైద్య నిపుణుల భద్రత కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

**NSD**

**DR. S. JAISHANKAR**

ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 2వ భారత్-చిలీ జాయింట్ కమిషన్ సమావేశానికి విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్ , చిలీ విదేశీ వ్యవహారాల శాఖ అల్బెర్టో వాన్ క్లావెరెన్ సహ అధ్యక్షత

వహిస్తారు. క్లావెరెన్ ఈరోజు చిలీ-ఇండియా బిజినెస్ (వ్యవసాయం) స దస్సులో కూడా పాల్గొంటారు. ఆ తరువాత ఆయన ముంబైకి వెళతారు. చిలీ విదేశాంగ మంత్రి నిన్న న్యూఢిల్లీకి విచ్చేసిన సంగతి తెలిసిందే . లాటిన్ అమెరికా ప్రాంతంలో చిలీ భారతదేశానికి కీలక భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించడానికి , సహకారం కోసం నూతన మార్గాలను అన్వేషించడానికి , ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి మంత్రి క్లావెరెన్ పర్యటన ఇరు పక్షాలకు మంచి అవకాశాన్ని కల్పిస్తోంది.

**NSD**

**WAQF (AMENDMENT) BILL**

వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024పై పార్లమెంటు సంయుక్త కమిటీ ... ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వాటాదారులు, సంస్థల నుండి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. కమిటీకి వ్రాతపూర్వక సూచనలను సమర్పించాలనుకునే వారు రెండు కాపీలను ఇంగ్లీషు లేదా హిందీలో జాయింట్ సెక్రటరీ లోక్‌సభ సెక్రటేరియట్‌కు పంపవచ్చు . అలాగే jpcwaqf-lss@sansad.nic కు ఇమెయిల్ కూడా చేయవచ్చని లోక్‌సభ సెక్రటేరియట్ అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 రోజుల లోపు సూచనలు పంపాలని కోరింది.

**NSD**

**CHOLERA VACCINE**

నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్ హిల్‌కాల్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ హైదరాబాద్‌లో విడుదల చేసింది. ఎంఎస్‌డీ, వెల్‌కం ట్రస్టుకు చెందిన హిల్‌మ్యాన్ లేబొరేటరీస్ లైసెన్సు ద్వారా ఈ టీకాను అభివృద్ధి చేసినట్లు భారత్ బయోటెక్ వెల్లడించింది. దీనికి సంబంధించి మూడో దశ క్లినికల్ పరీక్షలను 3 వేల 600 మందిపై విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. ఈ టీకాను ఉత్పత్తి చేసేందుకు హైదరాబాద్ , భువనేశ్వర్‌లలో కొత్త తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల తెలిపారు. ఈ రెండు కేంద్రాలకూ కలిపి ఏడాదికి 20 కోట్ల డోసుల వ్యాక్సిన్

ఉత్పత్తి సామర్థ్యం ఉంద న్నారు. హైదరాబాద్ కేంద్రానికి ఇప్పటికే భారత ఔషధ నియంత్రణ ప్రధానాధికారి డీసీజీఐ నుంచి అనుమతులు లభించాయని డాక్టర్ కృష్ణ ఎల్ల తెలిపారు.
NSD

**NSG - DIRECTOR GENERAL APPOINTED**
దేశంలోని ఉగ్రవాద వ్యతిరేక దళం నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్జి) డైరెక్టర్ జనరల్ (డిజి)గా సీనియర్ ఐపిఎస్ అధికారి బి. శ్రీనివాసన్ నియమితులయ్యారు. శ్రీనివాసన్ బీహార్ కేడర్‌కు చెందిన 1992 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి. కాగా, శ్రీనివాసన్‌ను ఈ పోస్ట్‌లో చేరిన తేదీ నుండి , అతని పదవీ విరమణ జరిగే తేదీ ఆగస్టు 31, 2027 వరకు కొనసాగడానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. శ్రీనివాసన్ ప్రస్తుతం బీహార్ పోలీస్ అకాడమీ, రాజ్‌గిర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.
**NSD**

**JAY SHAH**
ప్రస్తుతం బీసీసీఐ కార్యదర్శిగా ఉన్న జై షా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ స్వతంత్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జై షా, చైర్మన్ పదవికి ఏకైక నామినీ గా ఉన్నారు . ఈ ఏడాది డిసెంబర్ 1న ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు.
**NSD**

**MOHANLAL RESIGNED**
మలయాళ చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల్లో భాగంగా నటుడు మోహన్‌లాల్ నిన్న మలయాళ సినీ కళాకారుల సంఘం (అమ్మ) అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులను జస్టిస్ కె. హేమ కమిటీ నివేదిక వివరించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకు న్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలోని మహిళలు తీవ్రమైన వివక్ష, సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో వివరించారు.
**NSD**

**IMD**

సౌరాష్ట్ర, కచ్‌లోని వివిధ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాబోయే 48 గంటల పాటు గుజరాత్‌లోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ అప్రమత్తత ప్రకటించింది. అహ్మదాబాద్ , వడోదరతో సహా గుజరాత్‌లోని పలు జిల్లాలకు IMD వరద ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేసింది. రాష్ట్రంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి , లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న 23 వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించగా, 1,600 మంది ని రక్షించా రు. కాగా , గత 24 గంటల్లో గుజరాత్‌లో విస్తారంగా వర్షాలు కురిశాయి. బీహార్‌లో భాగల్‌పూర్, ముంగేర్, పశ్చిమ చంపారన్, ఖగారియా, కతిహార్, మరికొన్ని జిల్లాల్లో వరదల కారణంగా వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇదిలావుండగా, రానున్న రెండు మూడు రోజుల పాటు దేశంలోని పశ్చిమ , మధ్య, తీర ప్రాంతాల్లో అతి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది.

**NSD**

**PARALYMPIC GAMES**

ఈరోజు నుంచి పారిస్ లో పారాలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. దివ్యాంగుల కోసం జరిగే ఈ పోటీల్లో 22 క్రీడల్లో 168 దేశాల నుంచి 4 వేల 400 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. భారత్ తరుపున 84 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో 38 మంది, బ్యాడ్మింటన్ లో 13, షూటింగ్ లో 10, ఆర్చరీ లో ఆరుగురు అథ్లెట్లు పాల్గొంటున్నారు. సెప్టెంబర్ 8న ముగింపోత్సవం నిర్వహిస్తారు.

NSD

**JITENDRA- ANUBHAV AWARDS**

పదవి విరమణ చేస్తున్న, చేసిన ఉద్యోగులు సాధించిన విజయాలకు గుర్తింపుగా కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, ప్రజా సమస్యలు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు కొత్త ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో అనుభవ్ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ సంవత్సరం 22

మంత్రిత్వ శాఖల నుంచి వివరాలు అందగా, వాటిల్లో నుంచి విశిష్టంగా ఎంపికైన ఐదుగురికి అనుభవ్ అవార్డులు, పది జ్యూరీ ప్రశంసా పత్రాలు అందజేస్తారు. 2015 సంవత్సరంలో పింఛన్లు, పింఛన్ దారుల సంక్షేమ శాఖ అనుభవ్ పేరుతో ఆన్ లైన్ వేదికను ప్రారంభించింది.

**NSD**

**SANT DP-I 28.08.2024**

**JAN-DHAN**

Government flagship financial inclusion scheme Pradhan Mantri Jan Dhan Yojana today completed 10 years. More than 53 crore beneficiaries have been banked under the scheme so far. Prime Minister Narendra Modi has congratulated all beneficiaries and thanked those who made this scheme a success. In a social media post, the Prime Minister said, Jan Dhan Yojana has been paramount in boosting financial inclusion and giving dignity to crores of people, especially women, youth, and the marginalized communities. Union Finance Minister Nirmala Sitharaman said, the scheme integrates the poor into the economic mainstream and plays a crucial role in development of marginalised communities. She said, Jan Dhan-Mobile-Adhaar trinity enabled swift, seamless and transparent transfer of benefits of welfare schemes to eligible beneficiaries and promoted digital payments. She said, 67 percent of the accounts have been opened in rural or semi-urban areas, and 55 percent of accounts have been opened by women. More from our correspondent:

**><><> Bhupendra/1150**

**DR. S. JAISHANKAR**

External Affairs Minister Dr. S. Jaishankar and Foreign Affairs of Chile Alberto van Klaveren will co-chair the 2nd India-Chile Joint Commission Meeting in New Delhi today. Apart from this, Mr. Klaveren will also participate in Chile-India Business (Agriculture) Summit today and later proceed to Mumbai. Minister for Foreign Affairs of Chile has arrived in New Delhi yesterday. Chile is a key partner of India in the Latin American region. The forthcoming visit of Minister Klaveren will provide both sides an opportunity to review the progress in bilateral relations and explore new avenues for cooperation, further strengthening bilateral ties.

**WAQF (AMENDMENT) BILL**

The Joint Committee of Parliament on the Waqf (Amendment) Bill,

2024 has invited views and suggestions from the public, NGOs, experts, stakeholders and institutions. In an official statement the Lok Sabha Secretariat said, those desirous of submitting written suggestions to the Committee can send two copies either in English or in Hindi to Joint Secretary Lok Sabha Secretariat, and they can also email to jpcwaqf-lss@sansad.nic.in. The suggestions should reach within 15 days from the date of the publication of the advertisement. The Waqf (Amendment) Bill which was introduced in Lok Sabha during the Budget Session, was referred to the Joint Committee of Parliament for examination. The Committee is scheduled to report on the Bill to the House by the last day of the first week of the Winter Session of Parliament this year.

**MOHANLAL RESIGNED**

In a major development in the Malayalam film industry, actor Mohanlal resigned as the President of the Association of Malayalam Movie Artists (AMMA) yesterday. The decision comes in the aftermath of the Justice K. Hema Committee report, which detailed rampant harassment and abuse faced by women professionals in the industry. The report described severe discrimination and challenges those women in the Malayalam film industry endure, triggering widespread outrage and calls for accountability.

**IMD**

The Indian meteorological Department has issued red alert for several districts of Gujarat for the next 48 hours with prediction of extremely heavy rain at isolated places in Saurashtra and Kutch. IMD has also issued a flash flood risk alert for several districts of Gujarat including Ahmedabad, Vadodara. Relief and rescue operation is underway in the state with over 23 thousand people living in low lying areas have been shifted to safer places and over 1600 have been rescued. Meanwhile, widespread rainfall occured in Gujarat during the last 24 hours.

In Bihar thousands of people have been displaced due to flood conditions in Bhagalpur, Munger, West Champaran, Khagaria, Katihar and some other districts.

Meanwhile, the India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall in Western, Central and coastal parts of the country for the next two to three days. The agency said the deep depression over Saurashtra and Kutch and adjoining North Gujarat has moved westwards. Under this influence, Gujarat, Saurashtra and

Kutch, Rajasthan,Maharashtra are expected to witness very heavy to extremely heavy rainfall till 31st of this month.

**JAY SHAH**

Jay Shah, the current honorary secretary of the BCCI, has been elected unopposed as the Independent Chair of the International Cricket Council. Mr Shah, was the sole nominee for the chairmanship. He will assume his position on 1st December this year.

**TRIPTI : ANJALI MP-I 28.08.2024**

**NSG - DIRECTOR GENERAL APPOINTED**

Senior IPS officer B. Srinivasan was appointed as the Director General (DG) of the National Security Guard (NSG), the country's counter-terrorism force. Mr. Srinivasan is a 1992 batch Indian Police Service (IPS) officer of the Bihar cadre. The Appointments Committee of the Cabinet has approved the appointment of Mr. Srinivasan from the date of joining the post and up to the date of his superannuation which is August 31, 2027. He is currently serving as the director of Bihar Police Academy, Rajgir.

**TRIPTI MP-I 28.08.2024**

**NTF-MEET**

The National Task Force, NTF, constituted by the Supreme Court, will hold a meeting with State Chief Secretaries and Directors General of Police today to discuss short term measures for the security medical professionals. The meeting will be co-chaired by Union Home Secretary and Union Health Secretary via video conferencing. Yesterday, the first meeting of the Task Force, set up to make recommendations for safety, security and working conditions of medical professionals, was held in New Delhi under the chairmanship of Cabinet Secretary. The meeting discussed in detail on various issues and the members of the Task Force put forth their suggestions. The NTF members informed that they have been approached directly by various stakeholders and have individually received almost 300 to 400 suggestions. nion Health Ministry has created a national portal on its website under the title “Suggestions to NTF”- seeking suggestions from individuals and different stakeholders across the country. Suggestions of major stakeholders and those received on the portal will be collated by the Ministry for further consideration of the members of NTF. The Health Secretary along with NTF members will have wider consultations with various major stakeholders. States have also been requested to provide information on the security measures available in medical institutions in the State. The apex court, while hearing the case regarding the rape and murder of a doctor at the RG Kar Medical College and Hospital, Kolkata had set up the National Task Force to ensure the safety of medical professionals. Supreme Court had directed the task force to submit its interim report within three weeks and the final report within two months. **<><>ANAND/PALLAVI/0742**